ప్రజాశక్తి
మంగళవారం 22 అక్టోబర్ 2024   8 పేజీలు


గుంటూరు   పల్నాడు

చిచ్చుపెట్టడం దేశభక్తి కాదు

- ప్రజలకు మేలుచేసే విధానాలు అవసరం
- చంద్రబాబు టిడిపి అనే విషయం మరిచి కూటమి ప్రచారానికి ప్రాధాన్యం
- లెనిన్ శతవర్ధంతి సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశంలో ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగపడే విధానాలు అమలు చేయడమే నిజమైన దేశభక్తి అని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘువులు అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి తమకే దేశ భక్తి ఉందని చెప్పుకోవడం బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కే చెల్లిందని విమర్శించారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా 'సమకాలీన రాజకీయ పరిణామాల'పై సోమవారం గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ నిర్వహించారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ ఇతర పార్టీలపై ఆధారపడి మూడోసారి అధికారంలోకి వచ్చినా ప్రధాని మోడీ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను దూకుడుగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలను కట్టడి చేసేందుకు ఈడి, సిబిఐ దాడులు చేయిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు నాయుడు తన పార్టీ టిడిపి పేరు చెప్పు కోవడం మర్చిపోయి ఎన్‌డిఎ కూటమి అంటూ ఎక్కువగా ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తనను వ్యతిరేకిస్తున్న వారందరినీ లొంగదీసుకోవడం మోడీకి వెన్నతో పెట్టిన విద్యన్నారు. జమిలీ ఎన్నికలుంటే చాలా మందికి అర్థం కాకపోవచ్చని, ఇవి చాలా ప్రమాదకరమని చెప్పారు. అన్నిరకాల ఎన్నికలు ఒకే సారి జరిగితే స్థానిక ప్రజల అభిప్రాయాలు, స్థానికత ప్రభావం లేకుండా మొత్తం మోడీ భజనతో జరిపేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నా జమిలీ ఎన్నికలకు చంద్రబాబు మద్ధతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు 5.5 శాతం పెరిగాయని, ఇప్పటికే పప్పులు నూనెల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మహిళలు, బాలికలపై లైంగిక దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. హర్యానా, కాశ్మీర్‌లో కాంగ్రెస్ వైఖరి వల్ల బిజెపికి అవకాశం దక్కిందన్నారు. జమ్మూలో కాంగ్రెస్ వైఫల్యం వల్ల బిజెపికి ఎక్కువ సీట్లు వచ్చాయని, హర్యానాలో కాంగ్రెస్ ఏకపక్ష ధోరణి వల్ల స్వల్ప తేడాతో బిజెపి గెలిచిందని వివరించారు. కాంగ్రెస్ కూడా తన వైఖరి మార్చుకోవాలన్నారు. ప్రపంచ రాజకీయాల్లో అమెరికా ఆధిపత్యం కోసం బలహీనమైన దేశాలకు అండగా గెలిచి బలమైన

▶ 2లో


హాజరైన ప్రజలు


లెనిన్, సీతారాం ఏచూరి చిత్రపటాల వద్ద బివిఆర్, నాయకుల నివాళి


'ప్రియతమ నాయకుడికి అక్షర నివాళి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజ్యాంగ స్ఫూర్తికి బిజెపి తూట్లు

- కూటమి హామీలు విస్మరించి.. భారాలకు తొందర
- సమకాలీన అంశాలపై సిపిఎం సభలో నేతలు

ప్రజాశక్తి-గుంటూరు

భిన్న మతాలు, సంస్కృతులు, భాషలతో వైవిధ్యం కలిగిన భారతదేశాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని బిజెపి నీరుగారుస్తోందని వక్తలు విమర్శించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను వంటి అందమైన పేర్లతో రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా 'సమకాలీన రాజకీయ పరిణామాల'పై సోమవారం గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ నిర్వహించగా ముఖ్యవక్తగా సిపిఎం పొలిట్‌బ్యూర్ సభ్యులు బి.వి.రాఘవులు మాట్లాడారు. తొలుత లెనిన్ చిత్రపటానికి బి.వి.రాఘవులు, సీతారాం ఏచూరి చిత్రపటానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం 'ప్రియతమ నాయకుడికి అక్షర నివాళి' పేరుతో ప్రజాశక్తి ప్రచురించిన సీతారాం ఏచూరి పుస్తకాన్ని బి.వి.రాఘవులు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దేశ రాజ్యాంగ మౌలిక లక్షణాలైన సమాఖ్య విధానం, లౌకిక విధానం, స్వతంత్ర న్యాయవ్యవస్థ వంటి లక్షణాలను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాల హక్కులను హరించిందని, జిఎస్‌టి పేరుతో రాష్ట్రాల ఆదాయాన్ని దొంగిలిస్తోందని విమర్శించారు. జమిలీ ఎన్నికలు రాష్ట్రాల హక్కులను హరించటమేనన్నారు. అన్ని రాష్ట్రాల్లో బిజెపి, వారి అనుకూల ప్రభుత్వాలు ఉండాలన్నదే వారి లక్ష్యమన్నారు. గతంలో కోర్టులు అనేక సందర్భాల్లో ప్రజల హక్కులకు సంబంధించి చారిత్రాత్మక తీర్పులు ఇచ్చాయని, ఇప్పుడు న్యాయవ్యవస్థ స్వతంత్రను కోల్పోతుందని అభిప్రాయపడ్డారు. బిజెపి వారికి అనుకూలంగా ఉండే వారిని న్యాయవ్యవస్థలో చొప్పిస్తుందని, ఇది ప్రమాదకరమని అన్నారు. రాజ్యాంగానికి సవాలుగా మారిని

▶ 2లో

కాశ్మీరీ యువ సమ్మేళనం ప్రారంభం



మాట్లాడుతున్న వీసీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, గుంటూరు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 6 రోజుల పాటు జరిగే 4వ కాశ్మీర్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. కాశ్మీర్‌లోని 6 జిల్లాలైన పుల్వామా, బుడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా, అనంతనాగ్ నుంచి 132 మంది యువతి యువకులు హాజరయ్యారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్‌దాస్ మాట్లాడుతూ కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాశ్మీరీ యువతకు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరిస్తారని చెప్పారు. వీసీ కె.గంగాధరరావు మాట్లాడుతూ దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యాపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమ్మేళనం వల్ల కలుగుతుందన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు అలాగే రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శన ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సిబిసి, డిఆర్‌డిఎ, మెప్మా డిపార్ట్మెంట్ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేశారు. కాశ్మీరీ యువత సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు.


కాశ్మీరీ యువత


పోలీసుల త్యాగాలు మరువలేనివి : జిల్లా కలెక్టర్

8లో

నేడు డ్రోన్స్ సమ్మిట్-2024

ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి- మంగళగిరి

స్థానిక సికె కన్వెన్‌సన్‌లో మంగళవారం, బుధవారం జరిగే డ్రోన్స్ సమ్మిట్-2024ను సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు సైతం పాల్గొనే ఈ కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో చర్చించారు. పరిశీలనలో జెసి ఎ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఎమ్‌టిఎంసి కమిషనర్ అలీంబాష, మంగళగిరి తహశీల్దార్ సుభాని పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ పోటీల్లో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 19, 20 తేదీలలో నిర్వహించిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ఎస్ ధనుష్, పి.బాలసతీష్, ఆర్.ఆదిత్య చరణ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం అభినందనలో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకూ తాము ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. వరుసగా 2వ సారి సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. విద్యార్థులను వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, పీడీలు ఎల్.కృష్ణరెడ్డి, ఎన్.ఆంజనేయులు, పి.విజయ్ కుమార్ అభినందించారు.

చిచ్చుపెట్టడం దేశభక్తి కాదు

(మొదటి పేజీ తరువాయి)

దేశాలపై యుద్ధానికి ఉసిగొల్పుతోందని, రష్యాపై ఉక్రేయిన్ యుద్ధం కొనసాగించడం వెనుక అమెరికా పాత్ర ఉందని విశదీకరించారు. పాలస్తీనా స్వతంత్రంగా ఉండకుండా అమెరికా కుట్ర చేస్తోందన్నారు. నరేంద్ర మోడీ అమెరికాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఇజ్రాయిల్ దాడులను ఖండించే విషయంలో ఐక్య రాజ్యసమితిలో ఒకసారి ఇజ్రాయిల్‌కు అనుకూలంగా మరోసారి ఏ వైఖరి వెల్లడించకుండా అస్తవ్యస్త విదేశంగా విధానాన్ని అమలు చేశారని విమర్శించారు. అమెరికా, నాటో దేశాల సూచనల మేరకు కేంద్రం పనిచేస్తుందన్నారు.



పేదల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి- మాచర్ల

పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా హైదరాబాద్‌లో 1961లో వాసవి క్లబ్ సేవా సంస్థను స్థాపించారని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సగ్గుల ప్రసన్నరావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైభవ రెసిడెన్సిలో రీజియన్ చైర్మన్-5 మేడం నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన రీజయన్ మీట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాసవి క్లబ్ 11 మందితో ప్రారంభించి నేడు వేలాది క్లబ్లతో లక్షలాది మంది సభ్యులతో 100 కోట్లకు పైగా నగదుతో తమ సేవలను అందిస్తోందన్నారు. అనంతరం వాసవి క్లబ్ డిస్టిక్ 204ఎ గవర్నర్ కె.శివ సుబ్రహ్మణ్యం, క్యాబిన్ సెక్రెటరీ నాగమల్లేశ్వరరావు, వైస్ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం, వెంకటప్పారావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ అనిత వెంకటప్రసాద్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, మునగాల చిరంజీవి, బవిరిశెట్టి రామారావు మాట్లాడారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, ప్రసాదరావు, సెక్రటరీ నరసింహారావు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పారిశుధ్య పనులను ఎమ్మెల్యే అరవిందబాబు పరిశీలించారు. ఎప్పటికి అప్పుడు చెత్తను తీసివేయాలని చెప్పారు. వర్షాలకు రోడ్లపై మురుగు నీరు రాకుండా తగిన జాగర్తలు పాటించాలన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి బిజెపి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

బిజెపి విధానాలను ప్రజలు అందరూ ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను, ప్రజలకు ఇచ్చిన హామీలు వదిలి పదవులు పంచుకునే పనిలో ఉందని విమర్శించారు. హామీలు అమలు చేయమని అడుగుతుంటే తామొచ్చి నాలుగు నెలలే అయ్యింది, ఆగండి అంటున్న ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయటానికి మాత్రం ఆగట్లేదని ఎద్దేవా చేశారు. విద్యుత్ భారాలు రూ.8114 కోట్లు మోపేందుకు సిద్ధమైందన్నారు. గత ప్రభుత్వాన్ని బాదుడే..బాదుడు అన్న చంద్రబాబు నేడు విద్యుత్ ఛార్జీల పెంపు ద్వారా కూటమి బాదుడుకు సిద్ధమయ్యారన్నారు. కందిపప్పుడు, నూనె, నాణ్యమైన త్రాగునీరు అడుగుతుంటే నాణ్యమైన మద్యం తక్కువ ధరకు ఇస్తామని చెప్పటం శోచనీయమన్నారు. ఇటీవల లడ్డులో కల్తీపై మాట్లాడుతున్న ప్రభుత్వం స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వలేకపోతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయట్లేదని, నామినేటెడ్ పదవులు పంచుకోవటానికి మాత్రం కూటమి లెక్కలు వేస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే కరెంటు మీటర్లు తొలగిస్తామని ఇప్పుడు కొనసాగిస్తున్నారని, అదానీ కంపెనీతో వైసిపి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని, వీటి ద్వారా భవిష్యత్‌లో ప్రీపెయిడ్ బిల్లింగ్ విధానం వస్తుందని, ముందుగా ఎంత డబ్బులు కడతామో అంతవరకే కరెంటు ఇస్తారని వివరించారు. ఇసుక విషయంలో ఎమ్మెల్యేలు వేలు పెట్టొదని చంద్రబాబు హితోపదేశం చేస్తున్నారని, కానీ ఇప్పటికే కాళ్లు కూడా పెట్టి తిష్ట వేశారని అన్నారు. ఇసుక లేక రాష్ట్రంలో 30 లక్షల కార్మికులు కుటుంబాలకు పని దొరకట్లేదన్నారు. మరోవైపు సనాతన ధర్మం పేరుతో పవన్ ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు అందరి మనుషులం అని చెప్పుకొని ఇప్పుడు కొందరి మనిషిని అని చెబుతున్నాడన్నారు. సనాతన అధర్మాలను వీడి, సమాజం ముందుకుపోయే ధర్మంవైపు నిలబడాలని హితవుపలికారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యతని, ఆ బాధ్యత నుండి తప్పించుకొని ప్రపంచ బ్యాంకు నుండి అప్పు ఇప్పిస్తుందన్నారు. దీంతో రాష్ట్ర రాజధాని అమరావతి భవిష్యత్ ప్రపంచ బ్యాంకు చేతుల్లోకి వెళుతుందన్నారు. రాజధానికి నిధుల కోసం చంద్రబాబు కేంద్రాన్ని నోరు తెరిచి అడగాలన్నారు. ప్రజల సమస్యలు వదిలేసి ఒకరు రెడ్‌బుక్, మరొకరు గుడ్ బుక్ అంటున్నారని, రెండూ బ్యాడ్ బుక్‌లేనని ఎద్దేవా చేశారు. అందరికీ ఒకటే బుక్ రాజ్యాంగమని, దానిని కాపాడుకోవాలన్నారు. మంగళగిరి, రాజధాని ప్రజలకు లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని దేశ వ్యాప్త పిలుపులో భాగంగా నవంబర్ 8 నుండి 15 వరకూ చేపట్టిన ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

పాశం రామారావు మాట్లాడుతూ బిజెపి పాలనలో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా పెట్రోలు, డీజిల్‌పై కేంద్రం పన్నుల వల్ల వాటి ధరలు తగ్గలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక అందుబాటులో లేదన్నారు. గతంలో వైసిపి నేతలు, ఇప్పుడు టిడిపి నేతలు ఇసుక దోచుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి నిరంకుశంగా ప్రజా వ్యతిరేక విధానాలు అలంబిస్తోందని, అటువంటి బిజెపికి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాలు కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఎన్.భావన్నారాయణ, ఇ.అప్పారావు, కె.నళినీకాంత్, ఎం.రవి, ఎస్.ఎస్.చెంగయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత సభలో ప్రజా నాట్యమండలి గాయకులు జగన్, పద్మ, డి.శ్రీనివాసరావు, తదితరులు గేయాలు ఆలపించారు. ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ విద్యార్థులు అభ్యుదయ పాటలకు నృత్యాలు చేశారు.

భూ ఆక్రమణలపై ఫిర్యాదుల వెల్లువ



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతిఫిర్యాదు పరిష్కారం కావాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 105 మంది అర్జీలివ్వగా వీటికి కలెక్టర్‌తోపాటు జెసి సూరజ్, డిఆర్‌ఒ వినాయకం స్వీకరించారు. పాల్గొన్నారు.

వేధింపులపై స్వీపర్ ఫిర్యాదు

మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ విధానంలో ఏడేళ్లుగా స్వీపర్‌గా పని చేస్తున్న తనను విధులకు రావొద్దని శానిటరీ సూపర్వైజర్లు మార్క్, సురేష్ నాలుగు నెలలుగా వేధిస్తున్నారని బుల్లెద్దుల అన్నమ్మ ఫిర్యాదు చేశారు. 2 నెలల వేతనం ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని చెప్పారు. విధుల్లోకి రావాలంటే ఎమ్మెల్యే సిఫార్సు లెటర్ కావాలంటున్నారని వాపోయారు.

పొలాన్ని కాజేశారు

భవన నిర్మాణ పనుల కోసం కొన్నేళ్ల క్రితం బెంగుళూరులో ఉంటుండడంతో దాన్ని ఆసరాగా తీసుకుని తమ స్వాధీనంలోని అగ్రహారం భూమి 11.85 ఎకరాలను గుంటూరుకు చెందిన బడా పారిశ్రామికవేత్తలు దౌర్జన్యంగా ఆక్రమించి సాగు చేస్తున్నారని, ప్రశ్నిస్తే దాడికి యత్నించారని బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడుకు చెందిన చాపల నాసరయ్య ఫిర్యాదు చేశారు.

పింఛను మంజూరు చేయండి

పక్షవాతంతో కాలు, చేయి పడిపోయి ఏ పనీ చేయలేక పోతున్నానని, కుటుంబ పోషణ భారంగా మారిన నేపథ్యంలో సామాజిక పింఛను మంజూరు చేయాలని నరసరావుపేట పట్టణం కంభంపాలేనికి చెందిన సిరివెళ్ల బుజ్జి వేడుకున్నారు.

భూమిని హైవే రోడ్డు అధికారులు ఆక్రమించారు

కలకత్తా - చెన్నై రహదారికి అనుబంధంగా చిలకలూరిపేట మండలం తిమ్మాపురం వద్ద నుండి బొప్పూడి వరకు నిర్మించిన హైవే మార్గంలో 1.19 ఎకరాల్లో 20 సెంట్లు రోడ్డు మార్గం కింద అధికారులు తీసుకుని పరిహారం అందించారని బొప్పూడి గ్రామానికి చెందిన నందిగం వీరయ్య తెలిపారు. అయితే 4 సెంట్లు అదనంగా కలిపేసుకుని దానికి మాత్రం పరిహారం ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు.

భూమిని వైసిపి నాయకుడు ఆక్రమించాడు

వారసత్వంగా అనుభవిస్తున్న 5.21 ఎకరాల్లో తమ పొలం పక్కనే ఉన్న పొలం కలిగిన అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, జెడ్‌పిటిసి స్వర్ణ కుమారి భర్త శివాజీ 44 సెంట్లను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయించుకున్నాడని, న్యాయం కోసం రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదని పెదకూరపాడు మండలం గారపాడుకు చెందిన రాపర్ల పుల్లారావు ఫిర్యాదు చేశారు.

స్థలాన్ని మాన్యం భూమిలో కలిపారు

2020లో నరసరావుపేట పట్టణ సమీపంలోని వల్లపు చెరువు వద్ద గల ఏడుకొండలు నగర్ నందు 3 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసి తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, స్థలానికి సమీపంలో దేవుడు మాన్యం ఉండటం సాంకేతిక కారణాలతో అదే సర్వే నెంబర్ కొనుగోలు చేసిన 3 సెంట్ల కలవడంతో దేవాదాయ శాఖ అధికారులు భూమిని కాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని నరసరావుపేట మండలం దొండపాడుకు చెందిన చుండు సాంబశివరావు ఫిర్యాదు చేశారు.

పంచాయతీ స్థలం సర్పంచ్ భర్త కబ్జా

సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, ఆమె భర్త వైసిపి నాయకుడైన కోటిరెడ్డి పంచాయతీకి చెందిన స్థలాన్ని కబ్జా చేసి బంధువులకు విక్రయించారని, దీనిలో నిర్మాణాలు చేపట్టి అద్దెలకూ ఇచ్చారని నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన ఘంటా హరికృష్ణ ఫిర్యాదు చేశారు.

పొలాన్ని లాక్కున్న బంధువులు

వారసత్వంగా తమ కుటుంభం అనుభవిస్తున్న 7.10 ఎకరాల పొలంలో 70 సెంట్లను సమీప బంధువులు కాజేశారని, పోలీసులను సంప్రదించినా న్యాయం జరగలేదని ఈపూరు మండలం ఎర్రకుంట తండాకు చెందిన వడితే బాలునాయక్ ఫిర్యాదు చేశారు.

వికలాంగుణ్ణయినా మోసం

తల్లిదండ్రుల నుండి తనకు వారసత్వంగా రావలసిన మూడెకరాలను బంధువులు ఇవ్వడం లేదని, దివ్యాంగుడ్ని అని కూడా చూడకుండా హత్యాయత్నం చేశానని అచ్చంపేటకు చెందిన వేమ వెంకట నారాయణ ఫిర్యాదు చేశారు. తనపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఆ భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని వేడుకున్నారు.

పల్నాడు ఎస్పీకి 43 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 43 ఫిర్యాదులను ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్వీకరించారు.

గ్రానైట్ వ్యాపారి మోసం, బెదిరింపు

నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామ సమీపంలో గల ఒక గ్రానైట్ ప్యాక్టరీలో సూపర్ వైజర్ పని చేసుకుంటూనే మధ్యవర్తిత్వంగా ఉండి బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన వేమా కోటేష్ కు ఈ ఏడాది మార్చి నెలలో రూ 4.62 లక్షలకు గ్రానైట్ శ్లాబ్ విక్రయించగా చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేశాడని ఇదేమని ప్రశ్నిస్తే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ప్రకాశం జిల్లా పరిటాలవారిపాలేనికి చెందిన తాతనబోయిన శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్.పి కె.శ్రీనివాసరావు

పొలం కబ్జా చేసి బంధువుల దౌర్జన్యం

30 ఏళ్ల నుండి 1.09 ఎకరాల చెరువు భూమిని సాగు చేసుకుంటున్నానని, సమీప బంధువులు పొలం పక్కనే పొలం కలిగి ఉన్న మన్నేపల్లి ఏసురత్నం, యాకోబు, మల్లేశ్వరి ఏకమై పొలం మొత్తం కబ్జా చేశారని, రొంపిచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా భార్య చంద్రమ్మపై దాడి చేశారని రొంపిచర్ల మండలం తుంగపాడుకు చెందిన మన్నెపల్లి అబ్రహం ఫిర్యాదు చేశారు.

వడ్డీ వ్యాపారుల దౌర్జన్యంపై ఫిర్యాదు

కుమారుడు మూర్తి తమకు తెలియకుండా తమ పేరిట ఉన్న ఇంటిని వడ్డీ వ్యాపారులకు విక్రయించి డబ్బులు తీసుకున్నాడని ఇటీవల వడ్డీ వ్యాపారులు ముక్కపాటి నాగేశ్వరరావు,యలవర్తి వీరయ్య, దుడ్డు ప్రసాద్ లు ఇంటి మీదకు వచ్చి మీ కుమారుడు ఇళ్ళు విక్రయించాడని ఇల్లు ఖాళీ చేయాలని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తమ పేరిట ఉన్న ఇంటిని ఎలా రిజిస్ట్రేషన్ చేయించారని అడిగితే విద్యుత్ శాఖ అధికారులతో కుమ్మక్కై ఇంటి విద్యుత్ కనెక్షన్ తొలగించారని శావల్యాపురానికి చెందిన వృద్ధ దంపతులు గొట్టం వీరాజనేయులు, అనంతమ్మ ఫిర్యాదు చేశారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవటానికి ఈనెల 25వ తేదీ వరకూ గడువు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి డి.మధుసూధనరావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రతిభావంతులైన పేద పేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచితంగా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. టెట్‌లో ఉత్తీర్ణులైన వారికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, ఆటెస్ట్‌లో 85శాతం, టెట్‌లో పొందిన మార్కులలో 15 శాతం వెయిటేజీ ఇచ్చి, వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలలోపు ఉన్నవారిని, స్థానిక సచివాలయంలో 6 ప్రామాణిక అంశాలను పరిగణలోకి తీసుకొని ఎంపికచెయ్యటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు https:// jnanabhumi. ap.gov.in పోర్టల్‌లో సంబంధిత ధవపత్రాలతో అక్టోబర్ 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ నవంబర్ 3న నిర్వహిస్తామన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.549/2022 ఇన్ ఓ.యస్.నెం.335/2017

బిట్వీన్

మలిరెడ్డి రమేశ్ రెడ్డి ...పిటీషనర్/వాది

వర్సెస్

షేక్ ఛాన్‌బీ మరియు ఇతరులు

...రెస్పాండెంట్సు/ప్రతివాదులు

ఆర్-2 షేక్ తంగెళ్ళ, తండ్రి నన్నీసా ఖాశీమ్, వంకాయలపాడు గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.

ఆర్-6 అడపాల వెంకయ్య, తండ్రి నాసరయ్య, వంకాయలపాడు గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు వాజ్యంలో వాది మీపై ఇందలి పిటీషన్‌ను/దావాను దాఖలు చేయగా శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఇందలి ప్రతివాదులు అయిన మీకు నోటీసులు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున పై తెలిపిన శ్రీ కోర్టువారు ఇందలి ప్రతివాదులకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును ఆర్డరు వేసియున్నారు. కావున ప్రతివాదుల హాజరు నిమిత్తం ది.01-11-2024న వాయిదా వేసియున్నారు. ఆరోజున మీరు గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉ॥10-30గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుటకు ఈ యొక్క ప్రకటన/నోటీసు ద్వారా తెలియజేయు నిమిత్తం ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : ది.01-11-2024

శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన వేయడమైనది.

జి.వి.యస్.ప్రసాద్, జి.వి.సుబ్రహ్మణ్యం,
యన్.వి.నాగరాజు,
న్యాయవాదులు,
అరండల్‌పేట, నరసరావుపేట.

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి నెం 16/2023 ఓ యస్ నెం 243/2015

బిట్వీన్

కల్వకొల్లు వెంకట సాంబశివరావు ...డి.హెచ్ .ఆర్

అండ్

వాకా సారధి. ...జే డి ఆర్

జే.డి.ఆర్

వాకా సారధి తండ్రి లీలా మోహనరావు,
నివాసం డోర్ నెం 8-3-369/169/158,
మధురానగర్, యర్రగడ్డ, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం

పై నెంబర్ కేసులోని డి హెచ్ ఆర్, జే.డి.ఆర్ పై దావా డిగ్రీ అమలు నిమిత్తం ఇ.పి దాఖలు చేయగా సదరు ఇ.పి లోని మీయొక్క హాజరు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు జారీ చేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని ది.28-10-2024 వతేదీన ఉదయం 10-30 నిమిషాలకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటం మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేదీ 28-10-2024

ఇట్లు
తాళ్లూరి మల్లిఖార్జునరావు,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

ఓ.ఎస్.నెం:134/2023

కావూరి మల్లేశ్వరరావు. ...వాది

ఎదిరి

పాలపర్తి నాంచారయ్య ...ప్రతివాది.

టు,
పాలపర్తి నాంచారయ్య,
S/o కోటేశ్వరరావు,
వ్యాపారము, డోర్ నెం.22-11-7, ఇటికంపాడు రోడ్డు, భారత్ గ్యాస్ ఆఫీసు దగ్గర, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.......**(ప్రతివాది)**

పై నంబరుగల దావాలో ప్రతివాది అయిన మీపై ది.07-07-2021 మరియు ది.10-7-2021 నాటి ప్రామిసరీ నోట్ల బాకీ రాబట్టుకొను నిమిత్తము వాది దావా దాఖలు చేయగా,మీకు సమన్లు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసు చేసినను మీరు గ్రామములో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ ద్వారా అనగా పేపరుపబ్లికేషన్ ద్వారా సమన్లు జారీ చేయుటకు శ్రీ కోర్టువారు ది. 22-10-2024కి వాయిదా వేసినారు. ఆరోజు పగలు 10.30 గంలకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల శ్రీకోర్టువారు విచారించి మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియ పరచడమైనది.

వాయిదా తేదీ 22-10-2024

/శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో/

చిల్లర నాగరాజు,
వాది తరపు అడ్వకేట్, పొన్నూరు.
సెల్: **9948503747.**

ప్రకటన

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.391/2023 in I.A.712/2013
in
O.S.No.304/2013

బిట్వీన్:

గౌతకట్ల పుల్లమ్మ ...పిటిష్నర్/వాది

And

గౌతకట్ల లక్ష్మమ్మ @ లచ్చమ్మ (Died) మరియు 5 వగైరాలు ...రెస్పోండెంట్స్/ప్రతివాదులు

To

R-3- అవుల నరసింహా రావు తండ్రి. గంగి రాజు, నూతలపాటివారిపాలెం గ్రామం, అత్తలూరి పోస్ట్, అమరావతి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ లోని I.A.391/2023 మరియు I.A.312/2023 పిటీషన్లు మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్ట్ వారు ది.28-10-2024 తేదికి వాయిదా వేసిఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం::10-30ని:లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటిషన్లో I.A.391/2023 మరియు I.A.312/2023 మీ పరోక్షం నందు తీర్మానించబడును. చిత్తగించవలెను.

వాయిదా తేది:28-10-2024

ఉల్లం శేషగిరి రావు,
పిటిష్నర్/వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి,
సెల్ నెం.**8639058779.**

SUMMON NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A.C.F.NO/MNL/NLG/ 318 of 2024

Between:-

M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Nalgonda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age about 39 years, R/o. Nalgonda town & Dist.

...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Badugu Suman, S/o.Pratap, Age about 40 years, Occ:Business, R/o. H.No.B/115, Pylon Colony, Nagarjunasagar Peddavoora(V), Chintalpalem Powerhouse Hostel, Nalgonda District-508203.
2. Gajula Srinivasa Rao, S/o.Subba Rao, Age about 46 years, Occ: Head Constable, R/o. H.No.11-26, Shivalayam Street, Kolakawry, Guntur District-522307.
3. Asika Siva Ram, S/o. Devadanam, Age about 50 years, Occ:Teacher, R/o. P/288, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District-508202.
4. Pula Sujatha, D/o. Ranga Rao, Age about 43 years, Occ: Typist, R/o.D-232, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District-508202.
5. Gunti Raj Kumar, S/o. Satyanandam, Age about 36 years, Occ: Bank Of India, R/o.SF/12, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda District-508202.

...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTN01L01P Ticket No.16 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.C156 and date on 23-10-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs.**4,08,496-00**.

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **30-10-2024** At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

దావా సమను

మహారాజశ్రీ PRL Senior Civil Judge Court Bapatla
IP No.8/2021

Between:-

Pusuluri Venkateswara Rao S/o Krishna, Hindu, aged about 30 years, Agriculturist, R/o Nagulapadu Village, Pedanandipadu Mandal, JCJC Bapatla Within The Jurisdiction of This Honourable Court

Vs

1.Shaik Khajavali, S/o Shaik Nagoor Saheb, Muslim, aged about 35 years, Carpainter, Resident of Nagulapadu Village, Pedanandipadu Mandal, JCJC Bapatla Within The Jurisdiction of This Honourable Court

2.Mohammed Shaneef, S/o Shaik Khajavali, aged 7 years, Being Minor Represented by Gardian Grand Father Shaik Nagoor Saheb, S/o Shaik Maktum Saheb, aged about 64 years Resident of Door No.1-41, Nagulapadu Village, H/o. Katrapadu, Pedanandipadu Mandal, Guntur Distrcit

3.Shaik Nagoor Saheb S/o Maktum Saheb, aged 64 years, Resident of Door No.1-41, Nagulapadu Village, H/o. Katrapadu, Pedanandipadu Mandal, Guntur Distrcit

D3: To, Shaik Nagoor Saheb S/o Maktum Saheb, aged 64 years, Resident of Door No.1-41, Nagulapadu Village, H/o. Katrapadu, Pedanandipadu Mandal, Guntur Distrcit

పై నంబరు దావాలో ప్రతివాది 3వ నంబరు వారిగా ఉన్న మీకు సమన్లు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసు చేసిననూ నోటీసు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందువలన శ్రీకోర్టువారు మీకు సమన్లు జారీ చేయుటకు ది.05-11-2024 నాటికి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 ని.లకు కోర్టు వారి ఎదుట స్వయంగా కాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలయును. లేనిచో విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:05-11-2024

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం: 19-09-2024

ఇట్లు
కళ్ళం హరనాథరెడ్డి,
న్యాయవాది, బాపట్ల.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.550/2022 ఇన్ ఓ.యస్.నెం.335/2017

బిట్వీన్

మలిరెడ్డి రమేశ్ రెడ్డి ...పిటీషనర్/వాది

వర్సెస్

షేక్ ఛాన్‌బీ మరియు ఇతరులు

...రెస్పాండెంట్సు/ప్రతివాదులు

ఆర్-2 షేక్ తంగెళ్ళ, తండ్రి నన్నీసా ఖాశీమ్, వంకాయలపాడు గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.

ఆర్-6 అడపాల వెంకయ్య, తండ్రి నాసరయ్య, వంకాయలపాడు గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు వాజ్యంలో వాది మీపై ఇందలి పిటీషన్‌ను/దావాను దాఖలు చేయగా శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఇందలి ప్రతివాదులు అయిన మీకు నోటీసులు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున పై తెలిపిన శ్రీ కోర్టువారు ఇందలి ప్రతివాదులకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును ఆర్డరు వేసియున్నారు. కావున ప్రతివాదుల హాజరు నిమిత్తం ది.01-11-2024న వాయిదా వేసియున్నారు. ఆరోజున మీరు గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉ॥10-30గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుటకు ఈ యొక్క ప్రకటన/నోటీసు ద్వారా తెలియజేయు నిమిత్తం ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : ది.01-11-2024

శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన వేయడమైనది.

జి.వి.యస్.ప్రసాద్, జి.వి.సుబ్రహ్మణ్యం,
యన్.వి.నాగరాజు,
న్యాయవాదులు,
అరండల్‌పేట, నరసరావుపేట.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-చేబ్రోలు : ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చేబ్రోలులో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం చేబ్రోలు మెయిన్‌రోడ్డులో నివసిస్తున్న వెంకటేష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబసభ్యులు 108ద్వారా గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

విడతల వారీగా రూ.37 లక్షల నగదు చోరీ

డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి నాలుగు నెలలుగా దొంగతనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్





డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి, పని చూపించిన యజమాని ఇంటికే కన్నం వేసిన ఘటన మంగళ గిరిలో వెలుగు చూసింది. సోమవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి మురళీకృష్ణ మీడియాతో మాట్లా డారు. ఎంటిఎంసి పరిధిలోని ఆత్మకూరు బైపాస్ పక్కన గల మిడ్ వ్యాలీ సిటీలో ఓ డాక్టర్ ఇంట్లో చెంగపు వెంకటరమణ అనే మహిళ పని మనిషిగా చేరింది. ఈక్రమంలో నాలుగు నెలలుగా ఆమె దశల వారీగా సుమారు రూ.37 లక్షల నగదు, ఒక డైమండ్, నల్లపూసల గొలుసును చోరీ చేసింది. సదరు చోరీ ఫిర్యాదుపై మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. వారు దొంగిలించిన నగదును, చోరీ నగదుతో కొనుగోలు చేసిన వస్తువులను రికవరీ చేసి మీడియాకు ప్రదర్శించారు. సమావేశంలో మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

నేటి నుండి పల్నాడులో సామూహిక ఎలుకల నివారణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో నేటి నుండి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకలు నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో గోడ పత్రికను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలో 301 రైతు సేవా కేంద్రాలలో జరిగే ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించాలని మురళి తెలిపారు.



దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్

శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానము - కోటప్పకొండ క్షేత్రము

నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా. ఫోన్ నెం : 8500602664

షార్ట్ సీల్డ్ టెండరు ప్రకటన

పల్నాడుజిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు వ.నెం.1 నుండి 9 ఐటమ్‌లకు 5 నెలల కాలపరిమితికి(01-11-2024 నుండి 31-03-2025) లైసెన్సు హక్కులు పొందుటకు ఈ దిగువ ఉదహరించిన వివిధ ఐటములకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన వ్యక్తులు ది.22-10-2024 నుండి సీల్డ్ టెండర్లు దేవస్థానము వారి నుండి కొనుగోలు చేసి దేవ్థానము వద్ద ఏర్పాటు చేసిన సీల్డు టెండరు బాక్స్ ద్వారా సమర్పించవచ్చును.

సీల్డ్ టెండర్లు తేది:22-10-2024 ఉదయం గం॥ 10-00 నుండి తేది:29-10-2024 వరకు ఉదయం గం॥10-00 వరకు స్వీకరించబడి, తేది:29-10-2024 ఉదయం గం॥11-00 లకు తెరవబడును.

వ.నెం.	ఐటమ్ వివరములు	టెండరు ధరావత్తు రూ.	కాలపరిమితి/ నిర్వహించు విధానము
1.	ముఠా కూలీలను సప్లై చేయుట	రూ.1,000/-	01-11-2024 నుండి 31-03-2025 వరకు (5 నెలల కాలము) సీల్డు టెండర్లు ద్వారా
2.	స్వీపర్లను సప్లయ్ చేయుట	రూ.1,000/-	
3.	ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుట	రూ.1,000/-	
4.	సెక్యూరిటీ గార్డులను సప్లయ్ చేయుట	రూ.1,000/-	
5.	ట్యాంకర్ల ద్వారా మంచినీరు సప్లయ్ చేయుట	రూ.1,000/-	
6.	ఆరిశ ప్రసాదము తయారు చేయుట	రూ.1,000/-	
7.	లడ్డూ ప్రసాదము తయారు చేయుట	రూ.1,000/-	
8.	ఎలక్ట్రికల్ సహాయకుని సప్లయ్ చేయుట	రూ.1,000/-	
9.	వెల్డింగ్ పని చేయుట	రూ.1,000/-	

కోటప్పకొండ :
ది.21-10-2024

శ్రీ స్వామివారి సేవలో.........
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి



పెట్టుబడి సాయం కోసం రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

అన్నదాత సుఖీభవ పదకం ద్వారా రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ దానియేలుకు రైతుసంఘం సోమవారం విన్నవించింది. సంఘం నాయకులు డి.శేషారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం విధించిన అనేక నిబంధనల వల్ల కొందరు రైతులు, కౌలురైతులకు పెట్టుబడి సాయం అందలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం అందరికీ ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.50వేల రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.మస్తాన్‌రావు, వై.నరేంద్రబాబు, పి.నాగమల్లేశ్వరరావు, ఎన్.శ్రీకాంత్, దావీదు పాల్గొన్నారు.



పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకుందాం : యుటిఎఫ్

ప్రజాశక్తి - వినుకొండ

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు అధ్యక్షతన సోమవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ శాసన మండలి చరిత్రలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల స్థానం ప్రత్యేకమైనదని నిజాయితీగా ఉంటూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలు శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రభుత్వాలకు విలువైన సూచనలు చేస్తున్నారని చెప్పారు. వివిధ రంగాల ప్రజల పోరాటాలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రజల గొంతుగా నిలిచారన్నారు. నవంబర్ 6వ తేదీ లోపు ఓట్లు నమోదు ప్రక్రియ ముగుస్తుందని, పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదవ్వాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతురెడ్డి మాట్లాడుతూ దశాబ్ధాలుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాజకీయాలకు అతీతంగా ప్రజల పక్షం వహిస్తున్నారని, వారిని గెలిపిద్దామని చెప్పారు. సమావేశంలో యుటిఎఫ్, ఇతర సంఘాల నాయకులు అజయ్‌కుమార్, నవీన్, ఎం.బుజ్జి, వెంకటరెడ్డి, జిలాని, తిరుపతిరెడ్డి, మల్లికార్జున లింగయ్య, ప్రసాద్, రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

పట్టభద్రుల ఓటు నమోదు కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్, స్కాలర్స్ ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటు నమోదు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఇ.రాజారావు, ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

- **అమరవీరుల దినోత్సవంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**
- **అమరవీరుల స్ఫూర్తితో బాధ్యతాయుతంగా పని చేయాలి : ఎస్పీ శ్రీనివాసరావు**



పైలాన్ వద్ద కలెక్టర్, ఎస్.పి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు అరవిందబాబు, పుల్లారావు తదితరుల నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలీసు వ్యవస్థ లేని సమాజాన్ని ఊహించలేమని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పోలీసు అమరవీరులకు నివాళులర్పించినా అనంత మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు. పోలీసు వ్యవస్థ లేకపోతే సమాజంలో సంఘ విద్రోహ శక్తులకు అడ్డే ఉండదన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశంలో పోలీసులు నిత్యం పహారా కాస్తు ప్రజలకు అన్ని విధాలా రక్షిస్తున్నారన్నారు. రాత్రనక, పగలనక, ఎండా, వాన తేడా లేకుండా విధులు నిర్వహించే శాఖ పోలీస్ శాఖ అని కొనియాడారు. అమరుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరు దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఎంతో మంది సైనికులు, పోలీసులు ప్రాణ త్యాగం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 26 (వీరిలో 9 మంది పల్నాడు జిల్లా వారు) మంది వీరమరణం పొందారన్నారు. వారి కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావులు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణత్యాగం వెలకట్టలేనిదన్నారు. అనంతరం వీర మరణం పొందిన ఎస్ఐ, 8 మంది పోలీస్ సిబ్బంది కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్ (పరిపాలన విభాగం), నరసరావుపేట, సత్తెనపల్లి డీఎస్పీలు కె.నాగేశ్వరరావు, ఎం.హనుమంతరావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఎఎం.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ చేవారు. కళాశాల కార్యదర్శి అట్లూరి



శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. 300 మంది విద్యార్థులతో బస్టాండ్ వద్ద నుండి మల్లమ్మ సెంటర్, గడియార స్తంభం మీదుగా నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ మల్లికార్జున్, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలేశారు.

యానిమేటర్లపైనా కూటమి కుట్ర

ప్రజాశక్తి - దాచేపల్లి

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసిన, క్షేత్రస్థాయిలో అనేక సర్వేలతో సమాచారాన్ని ప్రభుత్వానికి ఇచ్చిన యానిమేటర్లు జీతాలు సరిగా రాకున్నా ఏళ్ల తరబడి పని చేశారు. ఇప్పుడు వారంతా ఉన్నపళంగా తొలగింపునకు గురయ్యారు. దాచేపల్లి మండలంలోని గ్రామాల్లో సుమారు వెయ్యికి పైగా మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయి. వీరికి రుణాలు ఇప్పించడం, మళ్లీ వాటిని వసూలు చేయడం, ఇతర వ్యవహారాలు చక్కబెట్టేందుకు 22 మంది యానిమేటర్లు పనిచేశారు. ఐదేళ్ల నుండి 20 ఏళ్ల సర్వీస్ ఉన్నవారు కూడా వీరిలో ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రాగానే వీరిలో 18 మందిని రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తొలగించారు. పైగా జీతాలనూ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని బాధిత యానిమేటర్లు వాపోతున్నారు. ఒక్కొక్కరికి రెండు నెలల జీతం రూ.16 వేల వరకు రావాలని చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల తీర్మానాల ద్వారా తమ జీతాలు ఇప్పించడం తోపాటు విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరుతున్నారు.

52 నెలలు జీతం లేకుండా పని

హైమావతి, ముత్యాలంపాడు

నేను ఐదేళ్లుగా పని చేస్తున్నా. 8 నెలలకే జీతం ఇచ్చారు. మిగిలిన 52 నెలలు ఏమీ లేకుండానే అధికారులు పని చేయించుకున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మమ్మల్ని తొలగించారు. అప్పటి వరకు పెండింగ్ ఉన్న జీతాలివ్వాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు.



తొలగింపునకు గురైన యానిమేటర్లు

వి.సుమతి, శ్రీనగర్

పార్టీలతో పని లేకుండా డ్వాక్రా సంఘాల్లో 20 ఏళ్ల నుండి పని చేస్తున్నా. కూటమి ప్రభుత్వం అధికారం రాగానే స్థానిక నాయకులు ఆదేశాల మేరకు నన్ను తొలగించారు. పెండింగ్ జీతాలైనా ఇవ్వడం లేదు.

ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో ఇసుక బుకింగ్ : కలెక్టర్



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇసుక, ఎరువుల పంపిణీ, గ్రీవెన్స్, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ పి.అరుణ్‌బాబు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఇసుక పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలని, రోజూవారీ కోటాలో 50 శాతం ఇసుక ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా, మరో 50 శాతం రీచ్‌ల వద్ద ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇవ్వాలని చెప్పారు. రీచ్‌లు, స్టాక్ పాయింట్లతోపాటు అక్రమ తరలింపునకు అవకాశం ఉన్న రూట్లలో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వచ్చే వారం నుంచి ప్రభుత్వ శాఖల పరిధిలో నిర్మాణాలకు ఇసుకను రిజర్వ్ చేసి నిరాటంకంగా పంపిణీ చేస్తామన్నారు. వచ్చే వారం నుంచి ప్రతి రెండు వారాలకోసారి జిల్లా అధికార యంత్రాంగంతో నియోజకవర్గాల వారీగా గ్రీవెన్స్ నిర్వహించాలని చెప్పారు. నాలుగు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఆధార్ ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎరువులు, పురుగు మందుల కొరత రాకుండా చూడాలని, దుకాణాల తనిఖీ చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రవిని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో వినాయకం, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, సీపీవో జి.శ్రీనివాస్, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి నాగయ్య, జిల్లా ఉద్యాన అధికారి రమణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విఆర్‌కు దాచేపల్లి సిఐ

ప్రజాశక్తి - దాచేపల్లి

విధులు చేపట్టిన రెండున్నర నెలలకే దాచేపల్లి సిఐ వెంకట్రావును పోలీస్ ఉన్నతాధికారులు విఆర్‌కు పంపించారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయన్ను కొద్దికాలానికే వెనక్కు పిలిపించడం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ అంశాలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. గతంలో టిడిపి నాయకులను ఇబ్బంది పెట్టి వారిచ్చిన ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రచారమవుతోంది.

ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో డ్రోన్ వర్క్‌షాప్ విజయవంతం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఇండియన్ డ్రోన్ అకాడమీ వారిచే డ్రోన్ వర్క్ షాప్ సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఇండియన్ డ్రోన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ కె.వంశీకృష్ణ, శ్రీదేవ్, సందీప్ శ్రీనివాస్, రామకృష్ణ హాజరయ్యారు. సాంకేతిక రంగంలో డ్రోన్‌ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రస్తుతం వ్యవసాయరంగలో కూడా ఈ డ్రోన్ లు ఉపయోగిస్తున్నారని అన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో డ్రోన్‌ల ప్రాముఖ్యత పెరిగిందని, రహదారులు, వ్యవసాయం, నిర్మాణాభివృద్ధి, విపత్తుల్లో డ్రోన్‌లతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. పల్నాడు ప్రాంతంలోనే మొదటిసారిగా తమ కళాశాలలో డ్రోన్ వర్క్‌షాప్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నజీమ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఐదుగురికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి - గుంటూరు

కారుణ్య నియామకంలో భాగంగా వివిధ పోస్టులకు ఎంపికైన ఐదుగురికి సంబంధించిన నియామకపు ఉత్తర్వులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అందించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామకంలో భాగంగా వివిధ పోస్టులకు ఎంపికైన ఐదుగురిలో జూనియర్ అసిస్టెంట్లుగా ముగ్గురిని, ఇద్దరు ఆఫీసు సబార్డినేట్లుగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, పబ్లిక్ హెల్త్ మరియు సాంఘీక సంక్షేమ శాఖలలో నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ వారికి అందించారు. నిబంధనల మేరకు నెల రోజుల లోపు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటికి రిపోర్ట్ చేయాలని సంయుక్త కలెక్టర్ వారికి సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , ఎం.గంగ రాజు, డిఆర్ఓ పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురికి బ్యాక్‌లాగ్ పోస్టుల ఉత్తర్వులు

ప్రజాశక్తి -గుంటూరు

ప్రత్యేక డ్రైవ్ క్రింద వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులకు సంబంధించి నిర్వహించిన రిక్రూట్మెంట్‌లో పోస్టింగ్ పొందిన ముగ్గురికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ నియామక ఉత్తర్వులను అందించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక డ్రైవ్ క్రింద ఎంపిక అయిన వికలాంగుల ముగ్గురిలో ఇద్దరికి ఆఫీసు సబార్డినేట్లుగా, ఒకరికి నైట్ వాచ్ మెన్‌గా జిల్లా పరిషత్ మరియు రోడ్లు మరియు భవనాల శాఖలో నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అందించారు. నిబంధనల మేరకు నెల రోజుల లోపు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటి కి రిపోర్ట్ చేయాలని సంయుక్త కలెక్టర్ వారికిసూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , ఎం.గంగ రాజు, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా విభిన్న ప్రతిభావంతులు , హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో విజయవంతంగా 300 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



ఎన్ఆర్ఐ వైద్య బృందం, సిబ్బంది

రెండు తెలుగు రాష్ట్రాలలో అధికంగా ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలోనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయని నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ వరప్రసాద్, యూరాలజీ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు గారు తెలిపారు. రోగికి కిడ్నీ మార్పిడి అనేది ఒక అద్భుతమైన వైద్య పురోగతి మరియు కొత్త జీవితాన్ని అందిస్తుందని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఈ శస్త్ర చికిత్సలు పేదలకు ఉచితంగానే అందిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటివరకు 302 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయని, డాక్టర్ల ఘనతను అభినందిస్తూ నేటి విజయం ఒక మైలురాయిగా గుర్తించబడుతుందని దీనిలో పాల్గొన్న వైద్య బృందానికి, ఇతర ఆరోగ్య సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలను తెలియజేస్తున్నామని అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు అన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వరరావు మరియు వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసి పరీక్షల్లో టిజెపిఎస్ కేడెట్స్ ఉత్తీర్ణత


ప్రజాశక్తి-గుంటూరు


ఎన్‌సిసి కేడెట్స్‌ను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

స్థానిక టిజెపిఎస్ కాలేజి ఎన్‌సిసి క్యాడెట్స్ బి.సర్టిఫికెట్స్‌కు సంబంధించిన పరీక్షలకు 19 మంది హాజరైతే అందరూ ఉత్తీర్ణత సాధించారని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన కేడెట్స్‌ను కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.వి. బ్రహ్మం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు లేకుండా మెరుగైన జీవనం కొనసాగించాలంటే చదువుకునే వయసులో కష్టపడే స్వభావం పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్‌సిసిలో చేరటం వల్ల వ్యక్తిగత జీవితంలో కూడా చక్కగా రాణిస్తారని, సామాజిక బాధ్యత, దేశభక్తి, ధైర్యం వంటి గుణాలు అలవడతాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి అధికారి మేజర్ పి.కుమార్‌రాజా, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీకి జాన్ రత్నబాబు చిత్రాలు ఎంపిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ విభాగం అధ్యాపకులు బి .జాన్ రత్న బాబుకు ప్రతిష్టాత్మక అవకాశం లభించింది. ఆయన గీసిన చిత్రాలు ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శితం కానున్నాయి. యూకే లోని ప్రతిష్టాత్మక సారాస్ ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ ఎంపవర్మెంట్ కలెక్టివ్ పేరుతో ఆర్ట్ ఎగ్జిబిషన్ నవంబర్ 22 నుంచి 25 వరకు జరగనుంది. ఈ ఎగ్జిబిషన్ కు 10 దేశాల నుంచి 12 మంది ఆర్టిస్టుల చిత్రాలు ఎంపికయ్యాయి. అందులో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఫైన్ ఆర్ట్స్ అధ్యాపకులు బి .జాన్ రత్నబాబు గీసిన చిత్రాలు కూడా ఉండటం గమనార్హం. జాన్ రత్నబాబు పంపిన 5 ఫోటో లను ఆ గ్యాలరీ ప్రదర్శనలో ఉంచుతారు. ఈ మేరకు సోమవారం సారాస్ ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు సారా సమాచారం పంపించారు. భారతదేశం నుంచి ఇద్దరిని ఎంపిక చేయగా వారిలో యూనివర్సిటీ నుంచి జాన్ రత్న బాబు ఒకరని తెలిపారు. ఆయన ఇప్పటికే ప్రపం చ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించగా ఇటువంటి ఆర్ట్ గ్యాలరీలో ఆయన చిత్రాల ప్రదర్శనమవడం ఆయనతో పాటు వర్సిటీకి కూడా గర్వకారణం గా చెప్పవచ్చు. ఏపీ లోని వైజాగ్‌లో జరిగిన జి20 సదస్సుకు జాన్ రత్న బాబు ఆధ్వర్యంలో గీసిన చిత్రాలు ప్రత్యేక ప్రశంసలను పొందాయి. ఆయనకు ఇది 4వ అంతర్జాతీయ ప్రదర్శన. ఇప్పటి వరకు 150 అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత జర్మనీ మీడియా బిల్డ్ నుండి క్రియేటివిటీ సర్టిఫికెట్ పొందడం విశేషం. ఈ గౌరవం 2022లో ఇండియా లో పొందింది జాన్ రత్న బాబు మాత్రమే. ఆయనను పలువురు ఈ సందర్భంగా అభినందించారు.


సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎఎన్‌యు భారీ విరాళం

చంద్రబాబు నాయుడుకు చెక్కును అందజేసిన వీసీ గంగాధరరావు, అధికారులు

ఉద్యోగుల వితరణ అభినందనీయం : ముఖ్యమంత్రి చంద్రబాబు

అంతర్జాతీయ స్థాయిలో యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచన

ప్రజాశక్తి - ఎఎన్‌యు


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కును అందజేస్తున్న వర్సిటీ విసి తదితరులు

సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉద్యోగులు భారీ విరాళాన్ని అందజేశారు. రూ .18,22,106 లను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి అందజేశారు. పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే. గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లతో పాటు వర్సిటీ అధికారులు ఈ సందర్భంలో ఉన్నారు. విజయవాడలో సంభవించిన వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేకమైన చర్యలు అభినందనీయమని ఈ సందర్భంగా వీసీ పేర్కొన్నారు. ఉద్యోగులు అందించిన భూరి విరాళం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేసి ఉద్యోగులను అభినందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఉద్యోగుల ప్రథమ కర్తవ్యంగా భావించి సహకారం అందించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో ఉన్న నాగార్జున విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. విశ్వవిద్యలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో అధికారులు ఆచార్య వి. రవికుమార్, ఆచార్య ఎం.సుబ్బారావు, ఆచార్య జి.రత్నాకర్, డాక్టర్ జి.అనిత, డాక్టర్ ఎ వి వి ఎస్ స్వామీ, డాక్టర్ గోపి కృష్ణ, మాజీ ఓ ఎస్ డి ఆచార్య జడ్. విష్ణువర్ధన్, వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఎన్స్ యూనియన్ అధ్యక్షుడు కె. కోటేశ్వర రావు, వై. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాలోత్సవ్ వేడుకలు ప్రారంభిస్తున్న రామారావు, తిరుపతిరెడ్డి తదితరులు

సుమేధా హైస్కూల్లో బాలోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో బాలోత్సవ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ జె.రామారావు, మాజీ ఎన్‌జిసి జిల్లా కోఆర్డినేటర్ డి.తిరుపతిరెడ్డి, చిల్డ్రన్ సైకాలజిస్ట్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మురుగుడి హరి, స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభాపాటవాలు వెలికి తీయటానికి, శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుండే పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం అలవాటు చేసుకోవాలన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాల బాలికలకు 32 రకాల ఈవెంట్లలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశామన్నారు.



మాట్లాడుతున్న చాంద్‌భాషా

ఉద్యోగుల సమస్యలపై సబ్‌కమిటీ నియమించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ నియమించాలని, బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రాంగణంలోనిసంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, జిపిఎఫ్ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులు, ఏపీజీఎల్ఐ బకాయిలు తక్షణమే చెల్లించే విధముగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐ.ఆర్, డిఏ, పిఆర్‌సి 12వ వేతసవరణ సంఘం తదితర అంశాలపై చర్చించటానికి వీలుగా క్యాబినెట్ సబ్ కమిటీని నియమించాలని కోరారు. వీటితోపాటు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్‌లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం గురించి కూడా చర్చించి నిర్ణయం తీసుకోవాలని కొరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.వి.యస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా శాఖాదరి తదితరులు పాల్గొన్నారు.

రాష్టస్థాయి పోటీలకు దుగ్గిరాల బాలిక ఎంపిక

ప్రజాశక్తి - దుగ్గిరాల


బాలికను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని షేక్ నాజరీన్ అండర్ 17 రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బాలికకు బహుమతిని ప్రదానం చేసి అభినందించారు.



సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ తుమ్మా సూజాత హర్షం వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజీ మైదానంలో జరిగిన 68వ ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో మత్తే విజయలక్ష్మి, బాలుర విభాగంలో మత్తే భూపేంద్ర కుమార్, ఇశ్వంత్ కుమార్, కార్తికేయరెడ్డి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని చెప్పారు. వచ్చేనెల 16, 17, 18 తేదీల్లో చిత్తూరు జిల్లా అరగొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. వీరిని ప్రిన్సిపాల్‌తోపాటు పిఇటి మత్తే కుమార్, ప్రతాప్, ఉపాధ్యాయులు సంతోష్, వినేష్, వెంకట్, రాజు, మణికంఠ, చైతన్య, నాగేశ్వరరావు, వరప్రసాద్, కొండలు అభినందించారు.



క్రీడల్లో గుడ్‌షెపర్డ్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - వినుకొండ

ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ గుంటూరు టిజెపిఎస్ కాలేజీలో నిర్వహించిన పోటీల్లో అండర్-18 విభాగంలో స్థానిక గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు విష్ణువర్ధన్, నాగరాజు, మణికంఠ ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జి.లక్ష్మీ సునీత సోమవారం తెలిపారు. నరసరావుపేటలో సాఫ్ట్‌బాల్ పోటీల్లోనూ అండర్-14 విభాగంలో మోహన్ గోపి, రాకేష్, రామకోటేశ్వరరావు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని, షటిల్ బ్యాడ్మింటన్‌లో కమల్ కుమార్ తృతీయస్థానంతో జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. కారంపూడిలో ఖోఖో అండర్-14 విభాగంలో పోటీల్లో ఆంజనేయ నాయక్, నాగవేణి ఎంపికయ్యారని తెలిపారు. సాఫ్ట్‌బాల్ జూనియర్స్ పోటీల్లోనూ అమీర్ సాయి జాతయ స్థాయిలో ఆడి రాష్ట్ర జట్టు తృతీయ స్థానం సాధించడంలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఈ మేరకు విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. తమ పాఠశాలలో అద్భుతమైన క్రీడా మైదానం, ఉత్తమ శిక్షకుల వల్లే తమ విద్యార్థులు రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పిఇటిలు అజీమ్, వెంకట్, కొండలు తిరుపతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల ఆర్‌సిఎం హైస్కూలులో అత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.వి.డి శివరామారావు ఆధ్వర్యంలో 165 మంది విద్యార్థులకు సోమవారం కంటి పరీక్షలు చేశారు. నలుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వారికి కళ్లజోళ్లు ఇస్తామని చెప్పారు. హెచ్ఎం సిస్టర్ విజయ కుమారి, ఉపాధ్యాయులు నాగభూషణ్‌రెడ్డి, ఎఎన్ఎం. నూర్జహాన్, ఆశా వర్కర్లు రమీజా, మల్లేశ్వరి, సుజాత, పద్మావతి పాల్గొన్నారు.

కార్మికులను పెంచడం మాని తొలగింపు

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల దీక్షలు - పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజకీయ వేధింపుల నేపథ్యంలో అక్రమంగా తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 7 రోజుకు, నిరసన 19 రోజుకు చేరుకుంది. సోమవారం దీక్షలను శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి దీక్షాపరులకు పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉద్యోగులను కార్మికులను రాజకీయ కోణంలో వేధిస్తోందన్నారు. ఇప్పటికే దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, అప్పటి మున్సిపల్ కమిషనర్ తన దృష్టికి రాలేదని జిల్లా కలెక్టర్‌కు సంజాయిషీ ఇచ్చారని, అయినా పరిస్థితి మారలేదని అన్నారు. గత 20 ఏళ్లలో ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి లేదన్నారు. పట్టణీకరణ పెరగడం, జిల్లా కేంద్రంగా నరసరావుపేట ఆవిర్భవించిన నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగుల సంఖ్యను పెంచాల్సి ఉండగా తొలగించడం దారుణమన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు చందాలు వేసుకొని పారిశుధ్య పనులు చేయించుకుంటున్నారన్నారు. భూగర్భ డ్రెయినేజీ సక్రమంగా పనిచేయక పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. యూనియన్ ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు మాట్లాడుతూ 20 రోజుల నుండి జోరు వానను సైతం లెక్కచేయకుండా నిరసన చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. తమను విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బి.నాగమల్లేశ్వరి, ఎస్.రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పోలూరి రమణ, అక్కి పద్మ పాల్గొన్నారు.



దీక్షలను ప్రారంభించి మాట్లాడుతున్న శివ కుమారి

22 నుండి ఆధార్ నమోదు కేంద్రాలు

ప్రజాశక్తి-ఈపూరు

ఆధార్ నవీకరణ పూర్తి చేయుటలో భాగంగా మండలంలో ఈనెల 22 నుండి 25 వరకు నాలుగు రోజులు పాటు ఆధార్ మొబైల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ కె.ప్రభాకరరావు సోమవారం తెలిపారు. 22, 23న ఈపూరు జెడ్‌పి పాఠశాల, 24న కొచ్చర్ల గ్రామ సచివాలయం, 25న ముప్పాళ్ళ గ్రామ సచివాలయం-2లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నాదెండ్ల

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించగా ఎమెఎమల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. నాయకులు ఎన్.సదాశివరావు, బి.సత్యనారాయణ, ఎన్.హరిబాబు, ఇంఛార్జి ఎంపిడిఒ స్వరూపరాణి, తహశీల్దార్ ఎ.వి. రమణ పాల్గొన్నారు.

డీలర్లతో వ్యవసాయ శాఖ సమావేశం

ప్రజాశక్తి - దాచేపల్లి

ఎరువులు, పురుగు మందుల డీలర్లతో స్థానిక రంగనాయకుల స్వామి దేవాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. పిడుగురాళ్ల ఎడిఎ బి.శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్లతోపాటు నిర్ణీత ఫారాలు కలిగి ఉండాలన్నారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్‌పికి మించి విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎఒ డి.పాపకుమారి, డీలర్లు పాల్గొన్నారు.

వంద శాతం అక్షరాస్యత కోసం 'ఉల్లాస్'

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలో వంద శాత అక్షరాస్యత సాధనకు ఉల్లాస్ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ప్రసాదరావు సూచించారు. వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పలు శాఖల అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. పాఠశాల విద్యను కోల్పోయిన పెద్దలకు, నిరక్షరాస్యులకు ఈ పథకం ద్వారా చదువు చెప్పాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రెండు గంటల పాటు బోధించాలని, అందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సమావేవంలో వయోజన విద్య పర్యవేక్షకులు రవి గోవర్ధన్, అంగన్వాడి సూపర్వైజర్ దుర్గా, మండల రిసోర్స్ పర్సన్ పూర్ణచంద్ర రావు, వెలుగు సిబ్బంది అంజి నాయక్ పాల్గొన్నారు.



పెళ్లిలో మిగిలిన భోజనం పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు : ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని వృథా చేయొద్దని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు కోరారు. మండలంలోని జలాలపురానికి చెందిన రాగి గోవర్ధన్‌రెడ్డి, ఉమాదేవి పెళ్లి సందర్భంగా మిగిలిన భోజనాన్ని మండలంలోని 75 తాళ్లూరు బేడబుడగ జంగాల కాలనీలో 200 మందికి సోమవారం పంపిణీ చేశారు. బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పి.పూర్ణచంద్రరావు, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డి.విజయ్ బెన్నిబాబు, కో-ఆర్డినేటర్ వి.అనిల్ కుమార్, షేక్ ఖలీల్, గూడెం పెద్ద కిన్నెర, అచ్చయ్య, అంజయ్య, వీర్లంక పాల్గొన్నారు.

అసిస్ట్ సంస్థ నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - యడ్లపాడు : అసిస్ట్ స్వచ్ఛంగా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపురం ఎస్సీ కాలనీల్లో వెయి కుటుంబాలకు ఫీడ్ ఇండియా, మై టు ఫండ్ సంస్థల సహకారంతో బియ్యం, కందిపప్పు, నూనె, బిస్కెట్ ప్యాకెట్లను సోమవారం అందజేశారు. సంస్థ డైరెక్టర్ కృష్ణహరీష్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పనుల్లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ సాయం అందించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభావతి, సంస్థ కో-ఆర్డినేటర్లు డేవిడ్, వెంకయ్య పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- మాచర్ల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. జిల్లా ఉపాధి హామీ అధికారులతో స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఎమ్మెల్యే సోమవారం సమావేశమయ్యారు. పని అడిగిన ప్రతికూలికి పని కల్పించాలని, పని లేదని చెప్పొద్దని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పచ్చదనం పెంపొందించడానికి విరివిగా చెట్లు నాటాలన్నారు. ఇదిలా ఉండగా అతిథి గృహంలోని గదులను ఫర్నిచర్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎలక్ట్రికల్ బోర్డులు సైతం సరిగా లేకపోవటం, సరైన మెయింటినెన్సు లేక పోవటం తదితర అంశాలు గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.



షాదిఖానా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

పట్టణంలోని ముస్లిమ్ షాదిఖానా నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. ప్రెసిడెంట్‌గా సయ్యద్ జానీ (తోళ్ల జానీ), వైస్ ప్రెసిడెంట్‌గా ఖాజావలి (ఇసుక), సెక్రటరీగా సయ్యద్ అన్వర్, ట్రెజరర్‌గా చింతపల్లి ముజఫర్, గౌరవ అధ్యక్షులుగా మదర్ సాహెబ్, గొట్టిపళ్ల సైదా, జబ్బార్, సభ్యులుగా పెద్ద బద్రు, ముట్టుకూరు సుభాని, ఇసుక బాబు, నాగూర్ బాషా, కరిముల్లా, ఇమ్రాన్ ఎన్నికయ్యారు.

ఫుట్‌బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14 ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు మండలంలోని నందిగామ జెడ్‌పి పాఠశాలలో సోమవారం జరిగాయి. ఎంపికల ప్రక్రియను పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగభైరు సురేష్ కుమార్ పర్యవేక్షించారు. బాలుర విభాగంలో 170 మంది, బాలికల విభాగంలో 90 మంది ఎంపికలకు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 25 నుండి 27 వరకు సత్యసాయి జిల్లా హిందూపూర్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని సురేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా పిఇటిల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వినయ్ కుమార్, పిఇటిలు ఎల్.పిచ్చయ్య, బి.అనీల్ దత్తా నాయక్, కె.సునీత, జె.శిరీష, రియాజ్, షేక్ పెద్దకరీముల్లా పాల్గొన్నారు.



బాలుర జట్టు : కె.సాయి చరణ్, వై.గోపీచంద్, కె.చిరంజీవి, పి.చరణ్, వై.విజయ్ రాఘవరెడ్డి, డి.జాన్‌అఫ్రాన్, వి.వెంకట నాగ సురేంద్ర, వై.ఎం.ఎన్.గణేష్, ఎం.మనోహర్, సిహెచ్ హర్షవర్ధన్, టి.గౌరీ శంకర్, పి.భానుశ్రీ సంజయ్, ఎం.అనీష్, ఎం.సంజయ్, వి.నిఖిల్, పి.తేజసాయి, షేక్ మహమ్మద్ సైఫుల్లా, స్టాండ్ బైలుగా కె.క్రాంతివర్ధన్, ఎఫ్.అఫ్రాన్, ఎన్.హరినాష్

బాలికల జట్టు : డి.శ్రీలక్ష్మి ప్రసన్న, ఆర్.చైత్రశ్రీ, జి.పుష్పలత, పి.అక్షయ, డి.స్వప్న, పి.దివ్యశ్రీ, టి.శ్రీవల్లి, పి.అలేఖ్య, సి.హెచ్. అకీర, జి.చిన్మయి, టి.త్రివేణి, పి.ప్రవల్లిక, టి.హేమశ్రీ, ఎస్.రుచిత, ఎం.జాహ్నవి, జి.అను, షేక్ సమీరా, పి.శ్రీలక్ష్మి, స్టాండ్ బైలుగా త్రివేణి, ఎస్.మంజుల, వై.శిరీష

రైతులకు అడ్డంకులా ?

ప్రజాశక్తి-తాడేపల్లి


ఉండవల్లి గుహల వద్ద బారికేడ్లు

ఉండవల్లి అనంత పద్మనాభ స్వామి గుహల వద్ద పోలీసులు అత్యంత భారీ పటిష్టతతో బారికేడ్లు ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చ నీయం అయింది. ముఖ్యంగా రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉండవల్లి రైతులకు సంబంధించి పంట పొలాలు ఈ దారిలోనే ఉన్నాయి. పండిన పంట మార్కెట్‌కు తరలించా లన్నా, పొలాలకు ఎరువులు, ఇతర సామాగ్రి తరలిం చాలన్న ఈ దారి తప్ప మరో దారులేదు. గతంలో చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో కూడా రైతుల్ని అటువైపు వెళ్ళకుండా అనేక ఆంక్షలు విధించారు. ఐ సెక్యూరిటీ జోన్ పేరుతో, ముఖ్యమంత్రి నివాసముంటున్నారు అనే పేరుతో అటువైపు రాక పోకలపై నియంత్రించారు. దీనిపై అప్పట్లోనే పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. గత ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండటంతో రాకపో కలు కొన సాగాయి. మరల సీఎం చంద్రబాబు నాయుడు అవడంతో తమకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి జోక్యం చేసుకొని తమ పంట పొలాల్లోకి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రైతుల కోరుతున్నారు.

నేటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు


నాయకులు, కాంట్రాక్టర్‌తో చర్చిస్తున్న ఎస్ఈ ఇతర అధికారులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వటంతో నేడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తలపెట్టిన ధర్నాను వాయిదా వేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ధర్నా నేపథ్యంలో యూనియన్ ఇచ్చిన నోటీసుపై సోమవారం విద్యుత్ భవన్‌లో సూపరింటెండింగ్ ఇంజినీర్ కెవిఎల్ఎన్ మూర్తి, ఈఈ శ్రీని వాసబాబు, యస్ఎఒ రామి రెడ్డి, పిఒ గిరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.బాబుప్రసాద్, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.పవన్, కోశాధికారి కె. రాంబాబు, కాంట్రాక్టర్లు పాల్, అవినాష్‌తో చర్చలు జరిపారు. కార్మికుల ప్రధాన సమస్యలైన ఎస్ఈ పరిధిలోని ఈపీఎఫ్, ఈఎస్ఐకి సంబంధించి 10 నెలల బకాయిలకుగాను సోమవారం 4 నెలల బకాయిలు చెల్లిస్తామని, మిగిలినవి అక్టోబర్ నెలాఖరుకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు, వేతన స్లిప్పులు, కాంట్రాక్టర్ ద్వారా ఇప్పిస్తామన్నారు. 2023 నాటి జాతీయ, పండుగ సెలవు దినములకు సంబంధించి పెయిడ్ హాలిడేస్ బకాయిలను దీపావళి నాటికి చెల్లిస్తామన్నారు. ఎస్ఈ పరిధిలో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపడతామని నిర్దిష్ట హామీ ఇచ్చారు. కార్పొరేట్ ఆఫీస్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు రాస్తామని తెలిపారు.కార్మికులను వారి విధులను కాకుండా వేరే విధులను నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈచర్చలలో నాయకులు ఎస్డీ భాషా, నవీన్ తదితరులు పాల్గొన్నారు..


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆలపాటి

ముఖ్యమంత్రికి ఆలపాటి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - తెనాలి

కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎంపిక చేసినట్లు టిడిపి అధిష్టానం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆలపాటి కలిశారు. సిఎంకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్సీలు ఎఎస్ రామకృష్ణ, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రకాశం బ్యారేజీ వద్ద సోమవారం కూడా వరద ఉధృతి కొనసాగుతోంది. నాగార్జునసాగర్, పులిచింతల నుండి నీరు రావడంతో బ్యారేజీ వద్ద రెండు లక్షల 12,189 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. కృష్ణ పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, ఏలూరు, బందరు, రైవీస్ కాలువలకు 59.38 క్యూసెక్కులన్నిటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 26 250 నీటిని వదులుతున్నట్లు ప్రకాశం బ్యారేజ్ ఏ ఈ దినేష్ తెలిపారు. బ్యారేజీకి వరద పెరగటంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళనలకు గురికావద్దని తాడేపల్లి తాసిల్దార్ సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఉండవల్లి సెంటర్లో ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి-తాడేపల్లి



ఉండవల్లి సెంటర్లో సోమవారం రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించి పోయింది, దీంతో వాహన దారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సీఎంతో పాటు ఇతర ఉన్నతాధి కారులు, వీఐపీలు, వివిఐపీలు, 9 గంటల సమయంలో అమరావతి కరకట్టపై రాకపోకలు సాగించడంతో, ప్రకాశం బ్యారేజీ ఇవతల కృష్ణ పశ్చిమ డేల్టా కాలువ వద్ద ట్రాఫిక్ నిలుపుదల చేయటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. రెండు గంటల పాటు ఉండవల్లి సెంటర్ నుండి అమరావతి వైపు వెళ్లే రోడ్డు, మంగళగిరి వెళ్లే వైపు రోడ్డు, పెద్ద ఎత్తున ట్రాఫిక్ చక్రబంధంలో వాహనదారులు చిక్కుకుపోయారు. రెండు గంటల తర్వాత పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

బిందె పానకం రూ.30కి విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి శ్రీ పానకాలస్వామి ఆలయంలో స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన పానకం ధరను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం దేవస్థానం అధికారులు తగ్గించి సోమవారం నుంచి భక్తులకు విక్రయించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్త వెనిగళ్ళ ఉమాకాంతం మాట్లాడుతూ బెల్లం పానకం బిందె రూ.60, పటిక బెల్లం పానకం రూ.65 ఉండే ధరలను మంత్రి నారా లోకేష్ చొరవతో తగ్గించి బెల్లం పానకం రూ. 30, పటికబెల్లం పానకం రూ. 35కు భక్తులకు విక్రయించడం హర్షనీయ మన్నారు. గతంలో కాంట్రాక్టర్లు తయారు చేసే పానకంలో నాణ్యత ఉండేది కాదన్నారు. భక్తుల పానకం దోపిడీకి గురి కాకుండా చర్యలు తీసుకున్న మంత్రి లోకేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


వడ్డేశ్వరంలో ఆరోగ్య సంజీవిని ఉచిత మెడికల్ క్యాంపు

వడ్డేశ్వరంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో టిడిపి కార్యాలయంలో సోమవారం ఉదయం శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, ఈ పూరి బాబు ప్రారంభించారు. సుమారు 80 మందికి ఉచిత కంటి పరీక్షలను వైద్యులు నిర్వహించారు. కంటికి సంబంధించిన వివిధ జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, తగు సలహాలు సూచనలు ఇచ్చినట్లు టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని మెడికల్ క్యాంపు ద్వారా సుమారు 90 మందికి పైగా సాధారణ జబ్బులకు సంబంధించి పరీక్షల నిర్వహించి, మందులను ఆరోగ్య సంజీవిని నిర్వాహకులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మన్నెం సుబ్రహ్మణ్యం, ఇమాంస, కంచర్ల రంగారావు, చావలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును బాగు చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - తాడికొండ

అడ్డరోడ్డు పొన్నెకల్లు మధ్య ఉన్న ప్రధాన రహదారిని పునర్నిర్మించాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు. సోమవారం స్థానిక అడ్డరోడ్డు సెంటర్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్లు మాట్లాడుతూ అడ్డరోడ్డు నుండి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న పొన్నెకల్లు రహదారి భారీ వర్షాలకు పెద్ద పెద్ద గోతులుపడి అద్వాన స్థితికి చేరిందన్నారు. రహదారి శిధిలావస్థకు చేరినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోతుల రహ దారి వలన ఆటోలకు రిపేర్లు అధికంగా అవు తున్నాయని జీవనం సైతం భారంగా మారిందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆటో వర్కర్లు కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముప్పాళ్ల శివ శంకర్రావు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి

ఇంటింటికీ దోమల నివారణ పై అవగాహన

ప్రజాశక్తి - తెనాలి : దోమల నియంత్రణపై స్థానిక నాజర్ పేట పుట్టావారివీధి, కోగంటి శివయ్య మునిసిపల్ హై స్కూల్ ఏరియాలలో సోమవారం మలేరియా సిబ్బంది తో కలిసి జిల్లా మలేరియా అధికారి టి మురళీకృష్ణ సుబ్బరాయణం ఇంటింటికి సర్వేలో పాల్గొన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఎవరికైనా వైద్య సహాయం అవసరమైతే సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని, స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గాని సంప్రదించాలని చెప్పారు. ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా పొందవచ్చునని తెలిపారు. మరింత సహాయం కొరకు స్థానిక ఆషా కార్యకర్తలనుగాని, ఆరోగ్య కార్యకర్తలను గాని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారులు ఎస్ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, ఎం.బాలచంద్రమౌళి, ఎస్ శివ గణేష్, జి రవికుమార్, షేక్ రషీద్,షేక్ నవీద్ పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి :రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి చేరవేటంలో విశేషమైన కృషి చేస్తూ, పట్టణాలు, గ్రామాలలో గర్భిణులు, బాలింతలకు నవజత శిశులకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు వేతన పెంపు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్లోని ఏపీఐఐసీ బిల్డింగ్ వద్దకు ర్యాలీగా వచ్చి బిల్డింగ్ వద్ద బైఠాయించి, తమ సమస్యలను పరిష్కరించాలని మెరుపు ధర్నా చేశారు. ఆశా వర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని, అడిషనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్, అనిల్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) వర్కర్స్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిని, ఎస్ వెంకటేశ్వరరావు, గోపాల్, అమ్ములు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఆశాలు


పోలీసు అమరవీరుల దినోత్సవం లో పాల్గొన్న ఏపీఎస్పీ కమాండెంట్

పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి మంగళగిరి

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళ గిరిలోని ఆరవ పటాలం బెటాలియన్‌లో కమాండెంట్ కే నగేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ కే నగేష్ బాబు అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను గురించి వివరించారు. కార్యక్రంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి ఆశీ ర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్ డి వెంకటేశ్వర్లు, బెటాలిన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అరవింద స్కూల్లో అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి లోని అరవింద స్కూల్ లో సోమవారం విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళ మూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు మాదక ద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు విద్యార్థు లందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సం బంధాలను కోల్పోతామని తెలిపారు. మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని చెప్పారు. కార్యక్రమములో అరవింద స్కూల్ ఇంచార్జి డాక్టర్ సత్యశేఖర్, స్కూల్ ఉపాధ్యాయులు సరితా, సమతా, పేర్విన్, నీలిమ, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నాయకులు



అర్జీలు స్వీకరిస్తున్న జేసీ, ఇతర అధికారులు

గుంటూరు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 190 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదులను నిర్దేశిత గడువు లోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జేసీ భార్గవ్‌తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, ఎం.గంగరాజు, డిఆర్‌ఓ పెద్ది రోజా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 190 అర్జీలను స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వరద సాయం అందించాలి..

గత నెలలో సంభవించిన అధిక వర్షం, వరద నీరు వల్ల నష్టపోయిన తమకు పరిహారం అందించాలని గుంటూరు నగరంలోని బొంగరాల బీడు, కస్తూరి పేట, కాకుమానువారితోట ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అర్జీ అందచేశారు.వర్షం నీరు ఇళ్లలోకి వచ్చి ఇళ్లు మునిగాయని, సామాన్లు అన్నీ పాడైపోయాయని తెలిపారు. బట్టలు, వంటసామాన్లు, నిత్యావసర సరుకులు, బియ్యం అన్నీ పాడయ్యాయన్నారు. రెండ్రోజులు తిండి తిప్పలు లేక అల్లాడిపోయామన్నారు. తమకు ఎలాంటి పరిహారం ఇంతవరకూ అందలేదన్నారు. స్థానిక సచివాలయ సిబ్బంది కొన్ని పేర్లు రాసుకొని, కొన్ని పేర్లు రాయలేదని తెలిపారు. ప్రభుత్వం అందరికీ పరిహారం అందరికీ అందించాలని కోరారు. బాధితులతోపాటు విసికె పార్టీ నాయకులు కైలా.జయసుధ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - తెనాలి



అర్జీలు స్వీకరిస్తున్న తెనాలి కమిషనర్ శేషన్న

పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై స్థానికులు అర్జీలు సమర్పి ంచారు. వాటిలో పట్టణంలో కొందరు రోడ్లు ఆక్రమించి, మురుగు నీటి పారుదలకు విఘాతం కలిగిస్తున్నారని, అలాగే పట్టణంలో రోడ్లు అస్తవ్యస్థంగా ఉండటంతో రోడ్డుకు ఇరు వైపులా వర్షపు నీరు నిల్వ ఉంటుందని, సరి చేయాలని కోరారు. అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ ఆద్వర్యంలో నిర్వహించిన పిజి ఆర్ఎస్ లో మొత్తం ఐదు అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో డివిజినల్ పంచాయతీ అధికారి, పోలీసు శాఖ, ఎంపిడివో పరిధికి సంబందించి ఒక్కో అర్జీ దాఖలు కాగా, పురపాలక సంఘానికి సంబందించి రెండు అర్జీలు దాఖలయ్యాయి. సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు సబ్ కలెక్టర్, కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల, శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫోరెన్సిక్ క్యాంపస్ అవసరం

కేంద్ర హోం మంత్రికి ఎంపి లావు విజ్ఞప్తి



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ క్యాంపస్‌లు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటయ్యాయని, ఎపిలో కూడా ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థను నెలకొల్పాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవ రాయులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయన కేంద్రహోం మంత్రి అమిత్‌షాను కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. విశాఖ లేదా అమరావతిలో ఈ క్యాంపస్ ఏర్పాటు చేయాలన్నారు. అమరావతిలో భూమి అందుబాటులో ఉందన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న బేడా (బుడగ) జంగం సామాజిక తరగతికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అభ్యర్థించారు. ఏపీ రాష్ట్ర సాంస్కృతిక, సామాజిక నిర్మాణంలో ప్రత్యేకమైన, సమగ్రమైన పాత్ర 'బేడా' సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చడానికి సమగ్ర విధానాన్ని రూపొందించాలని కోరారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కేటగిరీలో సరైన గుర్తింపు కోసం వారి డిమాండ్‌లను ప్రాధాన్య ప్రాతిపదికన పరిశీలించాలని కోరారు.

పోలీసుల త్యాగాలు మరువలేనివి : జిల్లా కలెక్టర్

అమరవీరులకు పలువురు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ఎమ్మెల్సీ లక్ష్మణరావు నివాళి



పోలీస్ అమరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా స్థానిక జిల్లా కోర్టు సర్కిల్ వద్ద వున్న అమరవీరుల స్థూపం దగ్గర జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసన మండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు పుష్పగుచ్చాలు వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్‌పి సతీష్ కుమార్ స్మృతి పరేడ్‌కు హజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ, వారికి నివాళులు అర్పించారు. ప్రజల, ధన, మాన, ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారని, అటువంటి పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎటువంటి సమస్యలున్నా, సహాయం కావాలన్నా తెలియజేస్తే అండగా ఉంటామన్నారు. శాసన మండలి సభ్యులు కె. ఎస్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు దేశభక్తి మరియు విధేయతలను మనము గుర్తుంచుకోవాలన్నారు. అలాగే దేశ భద్రత కోసం రాత్రి , పగలు తేడా లేకుండా విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని తెలియజేశారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 216 మంది పోలీసుల పేర్లను అడ్మిన్ అడిషనల్ ఎస్‌పి జి.వి.రమణమూర్తి చదివి వినిపించగా, వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరుల కుటుంబాల సభ్యులకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు నగదు పంపిణీ చేశారు. గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస రావు, అదనపు ఎస్‌పి సుప్రజ , హెూంగార్డు కమాండెంట్ ఎఆర్ అదనపు ఎస్పీ హనుమంతు,డిఎస్‌పిలు అబ్దుల్ అజీజ్ , జయరామ్, పి.మల్లిఖార్జునరావు, రమేష్, బి.సీతారామయ్య, శాంత కుమార్, ఆర్ ఐలు శ్రీనివాసరావు, శ్రీ హరి రెడ్డి , శివరామ కష్ణ , స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్ రావు , రాంబాబు , పోలీసు అసోసియేషన్ సభ్యులు , గుంటూరు నగరంలో పని చేస్తున్న సిఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు అమర వీరుల కుటుంబాల సభ్యులు,పలువురు మాజీ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే సహించం : కేంద్ర మంత్రి పెమ్మసాని

రాఘవేంద్ర, తియ్యగూర కోల్డ్ స్టోరేజీ బాధిత రైతులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచిన పంటలపై కోల్డ్ స్టోరేజ్ యజమానులు రైతులకు తెలియకుండా పంటను బ్యాంక్‌లలో తనఖా పెట్టడం దారుణమని , అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ చెప్పారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో కోల్డ్ స్టోరేజ్ లో పంట నష్టపోయిన రైతులకు చెక్కులను పంపిణీ చేసే ఆయన పాల్గొన్నారు. గుంటూరురూరల్ మండలంలోని రాఘవేంద్ర , తియ్యగూర కోల్డ్ స్టోరేజ్ లో పంట నిల్వ వుంచి నష్టపోయిన 32 మంది రైతులకు రూ. కోటి పరిహారం చెక్కులను రైతులకు అందించారు. చంద్ర శేఖర్ మాట్లాడుతూ గుంటూరు మిర్చి యార్డు ఉండడం వల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు తమ మిర్చి బస్తాలను స్థానిక కోల్డ్ స్టోరేజ్ లలో భద్రపరచుకుంటున్నారన్నారు. అలాంటి రైతుల బలహీన తలను అడ్డం పెట్టుకొని మిర్చి బస్తాలను కొందరు నిర్వాహకులు అమ్ముకుని నకిలీ పేర్లతో బ్యాంకు రుణాలు తీసుకున్నారని, నష్టపోయిన రైతులు కన్నీరు పెట్టుకొని నా వద్దకు వచ్చినప్పుడు, వారి కష్టాన్ని చూసి కళ్ళల్లో నీళ్ల తిరిగాయన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ రూ. 1.60 కోట్లు రికవరీ చేసి రైతులకు అందజేస్తున్నామని, రైతులను మోసం చేసి నష్టపరిస్తే అలాంటి వారు ఎక్కడ దాక్కున్నా సరే తీసుకొచ్చి మరీ రికవరీ చేస్తామన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో వున్న రాఘవేంద్ర , తియ్యగూర కోల్డ్ స్టోరేజ్ సంఘటనలు జరిగిన వెంటనే రైతులు నల్లపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ధర్నా చేయడం జరిగిందన్నారు.కోల్డ్ స్టోరేజ్ లో వున్న స్టాక్ ను జిల్లా కలెక్టర్ అనుమతితో సీజ్ చేయడం జరిగిందన్నారు. యాజమాన్యాలను కూడా అరెస్ట్ చేయించామని తెలిపారు. 20 రోజుల్లో రైతుల కేసు పరిష్కరించి డబ్బులు అందించినట్టు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వేంకటేశ్వర రావు , మార్కెటింగ్ శాఖ ఏ. డి రాజబాబు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు -పిఎన్‌ఎం గీతాలు

సిపిఎం ఆధ్వర్యంలో విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సమకాలీన రాజకీయ పరిణామాలపై సోమవారం గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు రూరల్ మండలం అడవితక్కెళ్లపాడులోని ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూలు విద్యార్థులు పలు అభ్యుదయ పాటలకు నృత్య రూపకాలు ప్రదర్శించారు. పిఎన్‌ఎం కళాకారులు ఆలపించిన గేయాలు సభికులను ఆలోచింప చేశాయి.



బివిఆర్, కెఎస్ లక్ష్మణరావులతో విద్యార్థులు













ప్రజాశక్తి- గుంటూరు